## తోరుమామిడిలో పోలీసు కవాతు

తొరుమామిడిలో కవాతు నిర్వహిస్తున్నా కేంద్రబలగాలు

**బంట్వారం,నవంబరు 6 (ప్రభాతవార్త) :** త్వరలో రాష్ట్రంలో జరుగనున్న సాదరణ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి శాంతి బద్ర తలకు విఘాతం కలుగకుండ తగిన చర్య లు తీసుకోడంలో భాగంగా కేంద్రబలగాలు మండల పరిదిలోని రొంపల్లి, బంటారం, తొరుమామిడి గ్రామంలో సోమవారం కవా తు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలన్నారు. తమ పైస్థాయి అధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో కవాతు నిర్వహించడం జరుంగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధారూరు సీఐ రామకృష్ణ, ఎస్ఐ ఆనంద్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్‌వన్

**-మంత్రి సిహెచ్ మల్లారెడ్డి**

**-తూంకుంట,దేవరయాంజాల్‌లో బిఆర్ఎస్ భారీ ర్యాలీ**

తూంకుంటలో జరిగిన ర్యాలీ రోడ్‌షో సందర్భంగ మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, పార్టీ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్,పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, నవంబరు 6, ప్రభాతవార్త**

సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్‌గా నిలిచిందని రాష్ట్ర మంత్రి,మేడ్చల్ బిఆర్ఎస్ అభ్యర్థి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాత్రి శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని తూంకుంట, దేవరయాంజాల్ గ్రామాల్లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార భారీ (రోడ్‌షో) ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయా గ్రామాల్లో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే కనివినీ ఎరుగని తీరులో పేదల కోసం తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. నిరుపేదల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచినట్లు అవుతుందన్నారు. ఈ ప్రాంత ఎంపిగా రేవంత్‌రెడ్డి ఉన్నా అభివృద్ధి పనులు చేసిన దాఖలాలు లేవని ఆయన విమర్శించారు. ఈఎన్నికల్లో బిఆర్ఎస్‌కు భారీ మెజార్టీ ఇవ్వాలని మంత్రి మల్లారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, తూంకుంట మున్సిపాల్టీ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, మున్సిపాల్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు మద్దుల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు నాలిక యాదగిరి, బి.చంద్రశేఖర్‌యాదవ్, మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్, కౌన్సిలర్‌లు, నాయకులు నర్సింగ్‌రావుగౌడ్, డి.గోపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడవ రోజున ఏడు నామినేషన్లు దాఖలు

**-మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 6, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఉన్న ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మూడవ రోజు సోమవారం ఏడు నామినేషన్లు అందినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన ఈ సందర్భంగ మాట్లాడుతూ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒకటి, కుత్బుల్లాపూర్ నుంచి ఒకటి, కూకట్‌పల్లి నుంచి మూడు, ఉప్పల్ నుంచి రెండు నామినేషన్లు దాఖలు అయినట్లు వివరించారు. వారి నుంచి ఆర్‌ఓలు నామినేషన్లను స్వీకరించటం జరిగిందన్నారు. మేడ్చల్ నుంచి చింతల అంకాలమ్మ భరోసా పార్టీ నుంచి, కుత్బుల్లాపూర్ నుంచి దొంతుల బిక్షపతి స్వతంత్ర అభ్యర్థిగ, కూకట్‌పల్లి నుంచి సుధాకర్‌యాదవ్, చలిక పార్వతి, చలిక చంద్రశేఖర్‌లు స్వతంత్ర అభ్యర్థులుగా, ఉప్పల్ నుంచి ఏ.దేవేందర్, బొజ్జ యాదగిరి, స్వతంత్ర అభ్యర్థులుగ నామినేషన్లు వారు దాఖలు చేశారని అన్నారు. మల్కాజ్‌గిరి నుంచి సోమవారం మాత్రం నామినేషన్లు అందలేదన్నారు. జిల్లా వ్యాప్తంగ సోమవారం నామినేషన్ల స్వీకరణ ప్రశాంతంగ జరిగినట్లు కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఆర్‌ఓ కార్యాలయాల వద్ద భారీ ఎత్తున పోలీసు బందోబస్తును ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు.

# మాడ్గుల కాంగ్రెస్‌లో ఎవరి దారి వారిదే

**-ఐదు గ్రూపులుగా విడిపోయన నాయకులు**

**-మండలంలో కనిపించని ఎన్నికల ప్రచారం**

**మాడ్గుల,నవంబర్06,ప్రభాతవార్త:-** మాడ్గుల కాంగ్రెస్‌లో నాయకుల తీరు ఎవరికి వారే యమునా తీరే అనే చందగా మారింది. మండలంలో కాంగ్రెస్ పార్టీలో గ్రూపుల కుంపటి కారణంగా ఆ పార్టీ ప్రతిష్ట రోజురోజుకు దిగజారి పోతుందని ఆ పార్టీ శ్రేణులు నిరాశకు గురువుతున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల మధ్య తలెత్తిన తగాదాల కారణంగా ఆపార్టీ శ్రేణులు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు పట్ల అయోమయంలో పడ్డారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టికి కంచుకోటగా పేరున్న మాడ్గుల మండలం ఆనాదిగా రెండు గ్రూపులుగా కొనసాగుతూ వస్తుంది. రెండు గ్రూపులుగా ఉన్న కాంగ్రెస్ పార్టీలో నేడు ఐదు గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారుగా వ్యవరిస్తున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరుపున ప్రచారం చేసే నాధుడే కరువయ్యారని పార్టీ కార్యకర్తలు అభిమానులు బహాటంనే తమ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారయణరెడ్డి చేరడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. గతంలో మాడ్గుల మండలంలో మాజీ శాసన సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి మేనమామ ఆమన్‌గల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి,మాజీ కేంద్రమంత్రి సూదిని రాంరెడ్డిలవి రెండు గ్రూపులుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఐదు గ్రూపులుగా గ్రూపులుగా విడిపోయింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి,జడ్పీటీసీ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి ఒగ్రూపు కాగా,మాజీ ఎంపీపీ, టిపీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డిది మరోగ్రూపు ఉండగా కొత్తగా ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి, ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుద్దపల్లి సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్‌లది మూడో గ్రూపు కాగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారయణరెడ్డి అనుచరులైన సూదిని కొండల్‌రెడ్డి,సూదిని శ్రీనివాస్‌రెడ్డిలది నాలుగో గ్రూప్ ఇక ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అనుచరులది ఐదవ గ్రూపులుగా చలామణి అవుతున్నారు. ఇలా ఐదు గ్రూపుల నాయకులు తమదే పెత్తనం అంటే తమదేనంటూ అంతర్గతంగా కుమ్ములాడుకుంటున్నారు. దీంతో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అయోమయంలో పడ్డారు. గత నెల 19వ తేదిన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎన్నడు లేని విధంగా భారీ సంఖ్యలో కార్యకర్తలు తరిలిరావడంతో అధికార పార్టికి బుగులు మెదలైంది. కాని ఆ తర్వాత పార్టీ నాయకులు పార్టీ కార్యకలాపాల గురించి పటించుకోకపోవడంతో పార్టీ ప్రతిష్ట రోజురోజుకు దిగాజారిపోతుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నాయరణరెడ్డి చరిష్మాతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు భారి సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న గ్రూపుల తగాదాల కారణంగా కొత్తగా చేరిన నాయకులు నిరాశకు గురవుతున్నారు. మాడ్గుల కాంగ్రెస్ కుమ్ములాటలను అధిగమించేందుకు కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారయణరెడ్డి ఇటీవల మండల సమన్వయ కమిటీ ఏర్పటు చేయాగా కమిటీలో తమ గ్రూపుకు స్థానం కల్పించలేదంటు సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆరోపణలు చేసుకున్నారు. దీంతో సమన్వయ కమిటీ మూలకు పడగా ఈనెల 4న జరగాల్సిన కోర్ కమిటీ సమావేశం రద్దయింది. మండల కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య అంతర్గత కుమ్ములాటలు జరుగుతున్న టిపిసిసి సభ్యులు సూదిని రాంరెడ్డి హైదరాబాద్‌కే పరిమితమై పార్టీ బాగోగులు పట్టించుకోవడం లేదని పార్టీకి పెద్దదిక్కు లేక గ్రూపు తగాదాలు తారా స్థాయికి చేరుతున్నాయని ఆ పార్టీ శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టికి అత్యదికంగా మాడ్గుల మండలంలోనే అత్యధికంగా మెజార్టీ వచ్చే అవకాశం ఉన్నప్పటికి ఈ గ్రూపుల కుమ్ములాటలతో మెజార్టీ తగుతుందని విశ్లేషకులు అంచన వేస్తున్నరు.

అందరు నాయకులు గ్రూపు లేకుండ పని చేస్తే కాంగ్రెస్ కంచుకోటను కాపాడుకుంటారు. లేదంటే అంతే సంగతులట

## అనంతగిరిలో చిరుత సంచారం?

**-ఎన్నికల సిబ్బంది కంటబడ్డ చిరుత**

**-చిరుత ఆనవాళ్ల కోసం అటవీ శాఖ సిబ్బంది అన్వేశణ..**

**వికారాబాద్,నవంబర్ 06, ప్రభాతవార్త:** అనంతగిరి అడవి ప్రాంతంలో చిరుత సంచారం స్థానికులను, పర్యాటకులను భయాందోళనకు గురి చేస్తుంది. సోమవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో హరిత రిసార్టు ఘాట్ రోడ్డులో చిరుత సంచరించినట్లు పలువురు పేర్కొంటున్నారు. సర్వేలైన్ ఎన్నికల సిబ్బంది ఎన్నికల విధుల్లో భాగంగా అనంతగిరి నుంచి వికారాబాద్ వైపు వస్తున్నారు. అనంతగిరిలోని హరితా రిసార్టు దాటి వికారాబాద్ వైపు వస్తుండగా..డంపింగ్ యార్డు వైపు నుంచి అనంతగిరి అటవీ ప్రాంతం వైపు చిరుత రోడ్డు దాటుతూ ఎన్నికల సిబ్బందికి కనిపించింది. దీంతో వారు వాహనాన్ని నిలిపివేశారు. చిరుత రోడ్డు దాటాక స్థానిక అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే స్థానిక అటవీశాఖ అధికారులు ఘటన స్థలికి చేరుకుని చిరుత అడుగులకు సంబంధించి ఆనవాళ్ళ కోసం అన్వేశిస్తున్నారు. రాత్రి కావడంతో మంగళవారం ఉదయం చిరుత ఆనవాళ్లు కనుగొంటామని అటవీశాఖ అధికారులు తెలిపారు. అనంతగిరి రోడ్డు మార్గం గుండా ద్వి చక్ర వాహనదారులు ప్రయాణించరాదని అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు. చిరుత అన్వేషణలో భాగంగా అటవీ ప్రాంతంలో 4 సీసీ కెమెరాలు అమర్చినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.

## దమ్ముంటే కొడంగల్‌లో కెసిఆర్ పోటీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

**కొడంగల్,నవంబర్ 6ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో దమ్ముంటే కేసీఆర్ కొడంగల్ నుంచి పోటీ చేయాలని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. సోమవారం కొడంగల్‌లో భారీ ర్యాలీతో జన సందోహం మధ్య కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. రేవంత్‌రెడ్డికి అంబేద్కర్ చౌరస్తాలో అభిమానులు క్రేన్ సహాయంతో గజమాలతో సత్కరించారు. అంతకుముందు కొడంగల్‌లోని ఆయన నివాసంలో పార్టీ కార్యకర్తలు,నాయకుల సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. గత ఎన్నికల్లో దత్తత పేరుతో కొడంగల్‌ను దగా చేశారని మండిపడ్డారు. 5 ఏళ్ళలో కేసీఆర్, కేటీఆర్‌లు ఇచ్చిన హామీ ఒక్కటి నెరవేర్చలేదని,కొడంగల్‌లో ఎలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. కృష్ణా-వికరాబాద్ రైల్వేలైన్,జూనియర్,పీజీ కాలేజీలు,కృష్ణాజలాలు వస్తాయని అనాడు కేసీఆర్ గురునాథ్‌రెడ్డిని నమ్మించారు. అన్నీ సిరిసిల్ల, సిద్దిపేట్,గజ్వేల్‌కేనా..కొడంగల్‌కు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. హామీలు ఇచ్చి మోసం చేసిన బీఆర్ఎస్ సన్నాసులు ఇవాళ ఏ ముఖంతో ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. దత్తత కాదు ధైర్యం ఉంటే కొడంగల్‌లో పోటీ చేయ్ తేల్చుకుందామని కేసీఆర్‌కు సవాల్ విసిరానని,అభివృద్ధి చేయలేదు కాబట్టే తాను విసిరిని సవాల్‌ను కేసీఆర్ స్వీకరించలేదన్నారు. ఈ ఎన్నికలు కొడంగల్ ప్రాంత ప్రజలకు..కేసీఆర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలని,ఈ ఎన్నికలు ఆశామాషీ ఎన్నికలు కాదని..ఇక్కడి ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చే ఎన్నికలని,దేశ ముఖ చిత్రంలో కొడంగల్‌కు ఒక గుర్తింపు తెచ్చే ఎన్నికలన్నారు. చీలిపోతే కూలిపోతాం..కూలిపోతే మీ జీవితాలు ఆగమైతాయని, గ్రూపులు,గుంపులు కాదు..కొడంగల్ అంతా కలిసిరావాలని,కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ఏకగ్రీవ తీర్మాణాలు చేయాలని పేర్కొన్నారు. మీ ఆశీర్వాదమే అండగా..మీరిచ్చిన బలంతో కొడంగల్ గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఈ ప్రాంతం పేరు నిలబెట్టానని చెప్పారు. కొడంగల్ సమాజమంతా కూర్చుని ఆలోచన చేయాలన్నారు. తెలంగాణా రాజకీయాల్లో ఇంత గొప్ప అవకాశం కొడంగల్‌కు వచ్చిందని,కాంగ్రెస్ అధ్యక్ష పదవి నాది కాదు..మీదే..కొడంగల్‌లో ప్రతి బిడ్డ కాంగ్రెస్‌కు అధ్యక్షుడేనన్నారు. కర్నాటకలో డీకే శివకుమార్ కంటే ఎక్కువ మోజార్టీతో కొడంగల్‌లో కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువ్చే బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. కొడంగల్‌లో తాను గెలిచిన రెండేళ్ళలో నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల పూర్తి చేసి నీళ్ళు తీసుకొస్తానని,ఏడాదిలో మహబుబ్‌నగర్ చించోళి జాతీయ రహదారి పూర్తి చేయిస్తాని హమీ ఇచ్చారు. ఇక్కడి ఆడబిడ్డలకు ప్రత్యేక డిగ్రీ కలేజీలు తీసుస్తానని అండగా నిలబడే మీ ఆత్మగౌరవం నిలబెట్టే బాధ్యత నాదే అన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి మాట్లాడుతు కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని లక్ష ఓట్ల మోజార్టీతో గెలిపించేందుకు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. సమావేశంలో పీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్,మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,

**-అన్ని సిరిసిల్లా,గజ్వేల్,సిద్దిపేటకేనా.. కొడంగల్‌కు ఎందుకు ఇవ్వరు..?**

**-దత్తత పేరుతో కొడంగల్‌కు కేటీఆర్ దగా**

**-కొడంగల్‌లో ప్రతి బిడ్డా కాంగ్రెస్ అధ్యక్షుడే**

**-భారీ జనసందోహం మధ్య రేవంత్ నామినేషన్**

కొడంగల్‌లో నామినేషన్‌ను దాఖలు చేస్తున్న పీసీసీ అధ్యక్షులు

ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,మున్సిపల్ వైస్‌చైర్మేన్ ఉషారాణీలతో పాటు నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట్,దౌల్తాబాద్,కోస్గీ,మద్దూర్,దుద్యాల,కొత్తపల్లి,గుండుమాల్ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుంట్లూర్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మల్‌రెడ్డి రంగారెడ్డి

**-రంగారెడ్డిని రాజీవ్‌గృహకల్పలో గజమాలతో సత్కరించిన నాయకులు**

**-ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం: రంగారెడ్డి**

**హైదరాబాద్, నవంబర్ 6 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ఇంటింటికీ ప్రచారం నిర్వహించి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషిచేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇబ్రహీంపట్నం అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామంలో ఆదివారం రాత్రి ఆయన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఒకటవ వార్డు కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించి రాజీవ్ గృహకల్పలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. అదే విధంగా తొర్రూరు క్యాంప్ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో 4 మున్సిపాలిటీలకు చెందిన వివిధ పార్టీల నాయకులు మహిళలు చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందానని చెప్పుకుంటున్న మంచిరెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి అంతంత మాత్రమేనన్నారు. అరకొరగా నిధులు కేటాయించి ఒకటికి రెండు సార్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేయడమేనా అభివృద్ధి అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలలో వ్యతిరేకత ఉందని కాంగ్రెస్ పార్టీలో చేరికలే దీనికి నిదర్శనమన్నారు. వేల కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం, మేడి గడ్డ బ్యారేజీలు మున్నాళ్ల ముచ్చటగా మారాయని, అవి కేవలం బీఆర్ ఎస్ ప్రభుత్వ పెద్దల జేబులు నింపడానికే ఉపయోగపడ్డాయన్నారు. రానున్న ఎన్నికల్లో ఇబ్రహీంపట్నంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే నని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు నాలుగువారాల పాటు అప్రమత్తంగా ఉంటూ సరైన పోల్‌మేనే జ్‌మెంట్‌తో విజయం కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఉపాధ్యక్షురాలు చామ సంపూర్ణారెడ్డి, నాయకులు చిలుక మధు సూదన్‌రెడ్డి, చామకృష్ణారెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, చల్లూరి మురళీధర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జోర్కశ్రీరాములు, కొండల్‌గౌడ్, అణుకిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## తుక్కుగూడలో బిఆర్ఎస్ బంజారా ఆత్మీయ సభ సక్సస్

**-భారీగా తరలివచ్చిన గిరిజనలు**

**-ఆట పాటలతో మంత్రులు సబితాఇంద్రారెడ్డి, సత్యవతిరాథోడ్‌కు స్వాగతం**

**-భారీ మేజార్టీ గెలిపించాలని సత్యవతి పిలుపు**



**మహేశ్వరం నవంబర్ 6 (ప్రభాతవార్త)** తుక్కుగూడలో బిఆర్ఎస్ నిర్వహించిన గిరిజన ఆత్మీయ సదస్సు విజయవంతంగా జరగడంతో పార్టీ నాయకులు కార్యకరక్తలు ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మండలాలు, పలు మున్సిపాల్టీలు, కార్పోరేషన్ల పరిదిలోని పలు ప్రాంతాలనుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డికి మద్దతుగా బిఆర్ఎస్ అధ్యర్యంలో భారీ ఎత్తున్న గిరిజనులను ఈ సదస్సుకు తరలించారు. ఎన్నికల సమయంలో స్థానిక శాసన సభ్యురాలు మంత్రి సబితాఇంద్రారెడ్డి అధ్యర్యంలో మండల, జిల్లా నియోజకవర్గం స్థాయి పరిదిలోని పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు గత వారం రోజులుగా ఈ సభను విజయవంతము చేయడానికి కృషి చేశారు. పోటా పోటిగా కొన్ని గిరిజన తండాలు, గ్రామాల నుంచే కాకుండా ఆయా కాలనీలోని గిరిజన ప్రజలను ఈ సభకు తరలించడంలో స్థానిక గిరిజన నాయకులు ప్రతేక పాత్ర పోషించారు. తుక్కుగూడ మున్సిపాల్టీలోని ప్యాబ్‌సిటీ సమీపంలో సోమవారం జరిగిన సభకు స్థానికమంత్రి సబితా ఇంద్రారెడ్డితోపాటు రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌తో పాటు పలు ప్రాంతాల నుంచి గిరిజన ప్రతినిధులు అత్యదిక శాతం హాజరయ్యారు. ఈ సభ ప్రాంగణానికి ఉదయం నుంచి ర్యాలీలుగా భారీగా గిరిజనలు తరలిరావడంతో సభ ప్రాంగణం గిరిజన ప్రజలతో నిండిపోయింది. ఈ సభలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడతూ ఇన్నాళ్లు గిరిజనులను కాంగ్రేస్ బిజెపి నాయకులు ఓటు బ్యాంక్‌గానే చూశారు తప్పా వారి సమస్యల పరిష్కారానికి ఏనాడు కృషి చేయలేదని ఆమే పేర్కొన్నారు. లంబాడీలను కాంగ్రేస్, బిజెపిలు ఏనాడు పట్టించుకోలేదని,సిఎం కెసిఆర్ వచ్చాకా గిరిజనుల సంక్షేమం తండాల అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా భాధ్యతలు తీసుకున్న తర్వాతా గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత ఆయనదేనిని ఆమే గుర్తుచేశారు. మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డిని అత్యధిక మేజార్టితో గెలిపించాలని ఆమే పిలుపు నిచ్చారు. బిజెపి కాంగ్రేస్‌లు గిరిజన వ్యతిరేకులని, ఆ పార్టీలకు ఓట్లు వేసి వృదా చేసుకోకుడదని సత్యవతి రాథోడ్ హితువు పలికారు. గిరిజనుల అభివృద్ధే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయ మని గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది అర్హులకు 5 లక్షల భీమా 93 లక్షల కుటుంబాలకు పైగా లబ్ధి, తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అసరా పించ న్లు, 5016 దివ్యంగాలకు రూపాయాలు 6 వేలకు పెంపు రైతు బందు ఎకరాకు ఎటా 16 వేల రూపాయాలు, మహిళలకు ప్రతి నెల బృతి, 400 గ్యాస్ సిలిండర్, స్వంత జాగలేని పెదలకు ఇళ్ల స్థలాలు ఇళ్లు కట్టుకోవడానికి 3 లక్షలు గృహలక్ష్మి పథకాలు ప్రవేశపెట్టామని ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తే వెంటనే నిలదీయాలని మంత్రి సత్యవతిరాథోడ్ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలు పిలుపు నిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పి సబితాఇంద్రారెడ్డికి చెందిన కారు గుర్తుకు ఓటు వేసి భారీ మేజార్టితో గెలిపిం చాలని మంత్రి సత్యవతి కోరారు. ఈ సంధర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్టాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిని అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రామాల గురించి ఆమే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్, తుక్కుగూడ కౌన్సిలర్ బి రవి నాయక్, మహేశ్వరం నియోజకవర్గం ఎస్‌టి సెల్ అధ్యక్షుడు సబావత్ లచ్చ్యనాయక్,బిఆర్ఎస్ నాయకుడు దీప్‌లాల్‌చౌవాన్.బిఆర్స్ గిరిజన నాయకులు దేవల నాయక్, సేవలాల్ ఆలయ చైర్మన్ ఎస్ సీతారాం నాయక్. విఠల్‌నాయక్, రతన్‌నా యక్, లక్ష్మణ్ నాయక్,సర్పంచ్ మేగావత్ రాజునా యక్, డైరక్టర్ రవినానాయక్, సాలీవీరా నయక్, మండల ఎస్‌టి సెల్ అధ్యక్షుడు అంగోత్ గోపాల్ నాయక్, కందుకూర్ మండల ఎస్‌టి సెల్ అధ్యక్షు డు మాణిక్యమ్ నాయక్, ఎపిటిసి సభ్యురాలు రాజ మ్మ, హర్షగూడ రవినాయక్,కెసి తండా సర్పంచ్ మోతిలాల్‌నాయక్ బిఆర్ఎస్‌లో ఇతర కులాలకు చెందిన నాయకులు కూడా కొంతమంది పాల్గొన్నారు, నియోజకవర్గం బిఆర్ఎస్ బిసిసెల్ నాయకులు మార్కెట్ కమిటి చైర్మన్ సురేందర్‌రెడ్డి వట్టల మల్లేశ్ యాదవ్, కందుకూర్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నె జయందర్‌ముదిరాజ్,తుక్కుగూడ పార్టీ అధ్యక్షుడు జల్లెల లక్ష్మయ్య, లక్ష్మినర్సింహ్మ రెడ్డి,కూన యాదయ్య, వర్కల యాదగిరిగౌడ్, కె చంద్రయ్యముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నామినేషన్లు దాఖలు

బిఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తరపున నామినేషన్ వేస్తున్న ఆయన సతీమణి ముకుందమ్మ

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి సోమవారం తన నామినేషన్‌ను ఇబ్రహీంపట్నం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తరపున ఆయన సతీమణి ముకుందమ్మ మొదటి సెట్ నామినేషన్ వేసారు. ఇంటిపెండెంట్ అభ్యర్థిగా ముద్దగౌని రాజ్యలక్ష్మి రెండు సెట్ల నామినేషన్ వేసారు. దర్మసమాజ్ పార్టీ అభ్యర్థిగా తులసిగారి రవీందర్ తన నామినేషన్‌ను దాఖలు చేసారు.

### స్వర్ణకంకణ పురస్కారం అందుకున్న తెలుగు పండిత్

స్వర్ణ కంకణ పురస్కారం అందుకుంటున్న తెలుగు పండిత్‌కు సన్మానం చేస్తున్న నిర్వహకులు.

**కొందుర్గు, నవంబర్ 6, (ప్రభాతవార్త) :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భవాని సాహిత్య వేదిక వారు నిర్వహించిన జాతీయ స్థాయి శతాధిక కవి సమ్మేళనంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్‌గా పనిచేస్తున్న కేసమళ్ల వెంకటయ్య స్వర్ణ కంకణ పురస్కరం అందుకున్నారు. గత రెండు రోజులుగా కరీంనగర్‌లో నిర్వహించిన కవి సమ్మేళనంలో ఆయన పాల్గొని బహుజనులు అనే శీర్షికతో బహుజనుల ఈతిబాధల గురించి కవితా గనం చేసినట్లు తెలుగు పండిట్ వివరించారు. సుమారు 100 మంది పాల్గొన్న కవుల సమ్మేళనంలో వెంకటయ్య స్వర్ణ కంకణ పురస్కారం అవార్డు రావడం పట్ల గ్రామస్థులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఆయన మరిన్ని అవార్డులు తీసుకొని మండలానికి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు గుర్తింపు తీసుకురావాలని గ్రామస్థులు కోరుకున్నారు.

## బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరించాలి

పాటల సీడీ విడుదల చేస్తున్న మంత్రులు మహబూబ్‌ఆలీ, మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, నవంబర్ 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలో మల్లారెడ్డి పాటల సిడిని ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ సీనగర్ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు వరికుప్పల లింగస్వామి ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డిపై రూపొందించిన పాటల సిడిని హోంమంత్రి మహమూద్‌ఆలీ, మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి నర్సింగ్‌రావు, అంజనేయులు, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, బంగారు బాబు, లక్ష్మారెడ్డి, రూపని, సైదులు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 6, ప్రభాతవార్త** దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 2006-2007 బ్యాచ్ పదవతరగతి విద్యార్థులు 16వ వార్షిక ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని జరుపుకున్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ప్రకృతి వెన్యాలో జరిగింది. దీనిలో సుమారు 50మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని అందరు సంతోషంగ గడిపారు. నాటి ఉపాధ్యాయులను నాటి విద్యార్థులు సన్మానించి వారి నుంచి ఆశీస్సులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, నర్సింగ్‌రావు, ఆనంద్‌రావు, రాజ్యలక్ష్మి, శ్రీలత, ప్రసన్న, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

### అక్రమంగా మద్యం తరలించినా, నిల్వలు ఉంచిన కఠిన చర్యలు

**-జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ విజయభాస్కర్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 6, ప్రభాతవార్త**

అక్రమంగ మద్యం తరలించినా, నిల్వలు ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి విజయభాస్కర్ స్పష్టం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లాలోని అత్వెల్లి జాతీయ రహదారిన వాహనాలను ఎక్సైజ్ అధికారులు,సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ మాదవయ్య ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు జరిగాయి. పోలీసులు,ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగ వాహనాలను తనిఖీలు నిర్వహించటం జరిగిందన్నారు. ప్రజలు అందరు అక్రమ మద్యం గుర్తించటానికి విఆర్ఐటి యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఫిర్యాదులు చేయటానికి టోల్‌ఫ్రీ నెంబరు 1800 425 2523ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహనాల తనిఖీల కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టాస్క్‌ఫోర్సు సిఐ నర్సిరెడ్డి, కుత్బుల్లాపూర్ సిఐ యాదయ్య, మేడ్చల్ సిఐ నవనీత, పలువురు ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అత్వెల్లిలో వాహనాలను తనిఖీలు చేస్తున్న ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారులు,సిబ్బంది

# కాంగ్రెస్‌లో చేరిన బొమ్మరాసిపేట్ ఎంపిటిసి ఇందిర

### -మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి సమక్షంలో చేరిక

**శామీర్‌పేట, నవంబరు 6, ప్రభాతవార్త**

బొమ్మరాసిపేట్,బాబగూడ గ్రామాల ఎంపిటిసి సభ్యురాలు ఎస్.ఇందిర బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమె స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసిగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొంది గత కొన్నేళ్ల కిందట కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరటం, మళ్లీ ఆమె బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎట్టకేలకు మళ్లీ స్వంత గూటికి చేరినట్లు చెప్పవచ్చు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం తాను కృషి చేస్తానని ప్రజలు కూడ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావాలని, మేడ్చల్‌లో కాంగ్రెస్ గెలవాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఏ

బొమ్మరాసిపేట్ ఎంపిటిసి సభ్యురాలు ఎస్.ఇందిర బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి సమక్షంలో చేరిన దృశ్యం

బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిపల్లి మండల వైస్ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కార్పోరేటర్ అజయ్‌యాదవ్, ఎంపిటిసి అఖిలేశ్‌రెడ్డి,శామీర్‌పేట మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు యు.వెంకటేశ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, భరత్, ఇంద్రసేనారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు ఓటు వేయమని భూనిర్వాసితుల ఏకగ్రీవ తీర్మానం

**షాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త :** చందన్‌వెల్లి భూనిర్వాసితులకు న్యాయం చేయని బీఆర్ఎస్‌కు ఓటు వేయమని చందన్‌వెల్లి భూనిర్వాసితుల సంఘం ఏకగ్రీవంగా తీర్మాణం చేసుకుంది. సంఘం అధ్యక్షుడు నీరటి ఆంజనేయులు మాట్లాడుతూ.... చందన్‌వెల్లి భూనిర్వాసితులందరం నిరసన దీక్షలు చేసి జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్, మంత్రులు,కేటీఆర్‌కు కూడా విన్నవించుకున్నా ప్రయోజనం లేదన్నారు. త్వరలో న్యాయం చేస్తామని అని ఎవరు పట్టించుకోలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్యకు, బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రతి గ్రామంలో ప్రచారం చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటు వేయవద్దని, భూనిర్వాసితుల సంఘం నుండి ఒక అభ్యర్థిని పోటీలో ఉంచుతామన్నారు. ఈకార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు జంగయ్య, ఉపాధ్యక్షులు నర్సింలు, రెడ్డయ్య, ప్రధాన కార్యదర్శి అనంతం, కోశాధికారి నర్సింలు, సంఘం నాయకులు, రైతులు రాంబాబుగౌడ్, దయాకర్, ఎల్లేష్,యూసఫ్, వెంకటయ్య, రాం

రైతులతో మాట్లాడుతున్న భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు

చెంద్రయ్య, కిష్టయ్య, అంజయ్య,వెంకటేష్, కిషన్, మల్లేష్, గణేష్, బాలమణి, పెంటమ్మ, జరినాబూగం, భాగ్యమ్మ,మంజుల, పుష్పమ్మ, పెంటమ్మ, సుగుణమ్మ తదితరులు ఉన్నారు.

## కొడంగల్‌లో నాలుగు నామినేషన్‌లు దాఖలు

**కొడంగల్,నవంబర్ 6ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కొడంగల్ అసెంబ్లీ-72 స్థానానికి సోమవారం నాలుగు నామినేషన్‌లు రావడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి రేవంత్‌రెడ్డి రెండు సెట్ల నామినేషన్‌లను దాఖలు చేయగా అమ్ ఆద్మీపార్టీ నుంచి కాకులారం శ్రీనివాస్ ఓసెట్ నామినేషన్ దాఖలు చేయగా స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

### సిఎం కెసిఆర్ మా పెద్ద కొడుకు..ఆయనకే మా ఓటు

**జగదేవ్‌పూర్, నవంబర్ 6 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, ఎన్నికల ఇన్‌ఛార్జి రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇందులో భాగంగా రాధాకృష్ణశర్మ కొంతమంది వృద్ధులను అమ్మా కొన్ని రోజుల్లో ఎలక్షన్లు వస్తున్నాయి, మీ ఓటు ఎవరికి వేస్తారు అని ప్రశ్నించగా గతంలో మాకు ఇచ్చిన పెన్షన్ తక్కువగా ఉండేదని, ఇప్పుడు కెసిఆర్ రూ.2016 ఇవ్వడంతో మేము ఎవరిపై ఆధారపడకుండా బతుకుతున్నామని, అలాంటి భరోసా కల్పించిన నాయకుడు మా పెద్ద కొడుకు కెసిఆర్ అని, ఆయనకు కాకుండా ఎవరికి వేస్తాం ఓట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కావ్య దర్గయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, కొండపోచమ్మ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, బిసిసెల్ యూత్ ఉపాధ్యక్షుడు కదుర్ల ఆంజనేయులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు కుమార్, యాదవరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, విజయ్‌కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జంగని ఐలయ్య, ప్రధాన కార్యదర్శి రాములు తదితరులు పాల్గొన్నారు.

### లక్ష 50 వేల మెజార్టీయే లక్ష్యం

**సిద్దిపేట రూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త :** మంత్రి హరీష్‌రావుకు ఎన్నికల్లో లక్ష 50వేల మెజార్టీని అందించడమే లక్ష్యమని కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మీఅనంద్ అన్నారు. సోమవారం ఆమె ఇంటింటికి తిరుగుతూ మంత్రి హరీష్‌రావు సిద్దిపేటలో చేసిన అభివృద్ధిని, బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, మేనిఫెస్టోను వివరించారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు పేదలు, రైతులు, మహిళల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసిందన్నారు. దళితుల కుటుంబాల్లో వెలుగులు నింపడానికి దళితబంధు అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సాకి గాంధీ ఉన్నారు.

### ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

**-మంత్రి హరీష్‌రావు**

**ములుగు, నవంబర్ 6 (ప్రభాతవార్త):** ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలని మంత్రి హరీష్‌రావు అన్నారు. సోమవారం ములుగు మండలంలోని పలు పార్టీల కార్యకర్తలు జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, యూత్ ఐకాన్ జుబేర్‌ల ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జెండాలు మోసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు.

## గోల్‌మాల్ పార్టీలను తరిమికొట్టాలి

**-కెసిఆర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ అమీర్**

**గజ్వేల్, నవంబర్ 6 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో ఉన్న గోల్‌మాల్ పార్టీల ను తరిమికొట్టాలని కెసిఆర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, సమాచార హక్కు చట్టం చైర్మన్ మహ్మద్ అమీర్ ప్రతిపక్ష పార్టీలపై విరుచుకుపడ్డారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గాన్ని సిఎం కెసిఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, లక్ష మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు, కెసిఆర్ సేవా దళ్ నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళ్ రాష్ట్ర సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, స్థానిక ఆత్మ కమిటీ డైరెక్టర్ భానా పురం వెంకటేశం, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి లోకేష్, సభ్యులు ఆంజనేయులు, డాక్టర్ కాస జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**రాయపోల్, నవంబర్ 6 ప్రభాతవార్త:** ఈనెల 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూఓటు హక్కును వినియోగించుకోవాలని గజ్వేల్ ఏసిపి రమేష్, తొగుట సిఐ కమలాకర్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి అన్నారు. సోమవారం రాయపోల్‌తో పాటు కొత్తపల్లి, అనాజిపూర్ గ్రామాలలో కేంద్ర బలగాలు పోలీస్ సిబ్బందితో కలిసిఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి రమేష్ మాట్లాడుతూ.. 30 జరిగే అసెంబ్లీ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించడానికి జిల్లా పోలీస్ కమిషనర్ గారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లుచేయడం జరిగిందన్నారు. ఓటు హక్కును ఎలాంటి ప్రలోభా లకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తి పార్టీకి ఓటు వేసేందుకు ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామన్నారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్ సమాచారం ఇవ్వాలని లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 87126 67100 లేదా డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు.

### పెండింగ్ డిఏ లు వెంటనే విడుదల చేయాలి

**రాయపోల్, నవంబర్ 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలంలో టీపీటీఎఫ్ సంఘ సభ్యత్వంలో భాగంగా సభ్యత్వ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయులు అనేక సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. సిపిఎస్ విధానం వలన ఉద్యోగుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిపోయిందని, వారికి భద్రత కల్పించే విధంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజు, జిల్లా ప్రధానకార్యదర్శి మల్లికార్జున్, జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, రాయపోల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శేషాచారి, కనకరాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు దామెర రాజయ్య, తాళ్ల రాములుగౌడ్, నర్సింలుగౌడ్, సుగుణాకర్‌రెడ్డి, మెట్లు రామ్, వెంకటయ్య, వరప్రసాద్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

### బిజెపిలో చేరేందుకు తరలిన పలు పార్టీల నేతలు

**మర్కుక్, నవంబర్ 6 (ప్రభాతవార్త):** బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో పలు పార్టీల నుండి బిజెపిలో చేరేందుకు సోమవారం మాజీ జెడ్‌పిటిసి సింగం సత్తయ్య, మండలఅధ్యక్షుడు రమేష్, మర్కుక్ ఎంపి టిసి చైతన్య శంకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రాంరెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు బిజెపిలో చేరేందుకు తరలివెళ్ళారు. బిజెపిలో చేరిన వారిలో యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పలువురు ఉన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఈటల రాజేందర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, నాయకులు అంజిరెడ్డి, పుట్ట ఆంజనేయులు,పాల్గొన్నారు.

### నేడు హుస్నాబాద్‌లో మూడు నామినేషన్లు దాఖలు

**హుస్నాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థులు ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఐవోసీ భవనంలోని ఆర్‌డివో కార్యాలయంలో స్వతంత్ర అభ్యర్థిగా పచ్చిమట్ల రవిందర్‌గౌడ్,కేశవని సమ్మయ్య,బోమిని సదన్‌మహారాజ్‌లు నామినేషన్లు ఆర్‌డివో బెన్‌షాలోమ్‌కి అందచేసారు.

### పిఎఎల్ జాతీయ కన్వీనర్‌ను తొలగించిన పార్టీ

**హుస్నాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** సిపిఐ(ఎంఎల్) ప్రతిఘన అనుబంధ పంథం ప్రగతిశీల యువజనసంఘం జాతీయ కన్వీనర్ కొనసాగుతున్న మన్న ప్రకాశ్‌ను బహిష్కరిస్తున్నట్లు పార్టీ ప్రకటించింది. ఈ మేరకు ఇక నుండి మన్నె ప్రకాశ్‌కు పార్టీ కార్యక్రమాలతో కానీ విప్లవోద్యమాలకు కానీ ఎలాంటి సంబంధం ఉండబోదని పార్టీ ప్రకటించింది.

### టెక్నాలజీ సెంటర్ కార్యకలాపాలు ప్రారంభం

**శామీర్‌పేట నవంబరు6,ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరానికి మరో ప్రతిష్మాత్మక సంస్థ వచ్చింది యూకేలోని అతిపెద్ద ఫైనాన్షియల్ సర్వీసెస్ గ్రూప్‌ల లో ఒకటైన లాయిడ్స్ బ్యాంకింగ్ గ్రూప్ నగరంలోని నాలెడ్జ్ సీటిలో తమ లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ కార్యకలాపాలను ప్రారంభించింది. లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ తమ సంస్థ అంతటా ఏఐ,క్లౌడ్ బ్లాక్ చైన్ కార్యకలాపాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది కార్యాలయంలో ఉన్న ఫస్ట్ టీంలు యూకేలోని గ్రూప్ వినియోగదారులకు మద్దతు ఇవ్వడానికి డేటా, మెషీన్ లెర్నింగ్ ,క్లౌడ్‌ను ఉపయోగించడంపై దృష్టి పెడతాయి. ఇందుకోసం ఫుల్ స్టాక్,జావా బ్యాక్ ఎండ్,రియాక్ట్ క్లౌడ్ ఇంజనీర్స్ ,క్వాలిటీ ఇంజినీర్స్ వంటి స్పెషలిస్ట్ పోస్టులను భర్తీ చేయనుంది.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అందరికి న్యాయం

### దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

**మిరుదొడ్డి, నవంబర్ 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో తిరిగి బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే రజాకారుల పాలన వస్తుందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లింగుపల్లి, మల్లుపల్లితో పాటు పలు గ్రామాల్లో ఆయన సోమవారం పర్యటించి ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. ప్రతి రైతుకు వ్యవసాయానికి సాగునీరు అందించడానికి స్వర్గీయ ముత్యంరెడ్డి కూడవెల్లి వాగు వద్ద చెక్ డ్యాంలను నిర్మించారని తెలిపారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పేదలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అందరికి న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చిన అరు గ్యారెంటీ స్కీంలను పేదల కోసం అమలు చేసి తీరుతుం

మాట్లాడుతున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

దన్నారు. ప్రజలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీని అశీర్వాదించాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మద్దెల రాజేశం, హర్షత్, మహేందర్‌రెడ్డి, జోగ్గారి భాస్కర్, మహేష్‌కుమార్ ఉన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిజెపి,బిఆర్ఎస్ కార్యకర్తలు అయా పార్టీలకు రాజీనామాలు చేసి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి అయన కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాతూరి వెంకటస్వామిగౌడ్, అక్కపల్లి బాల్‌నర్సాగౌడ్, గజబ్ఖీంకార్ అశోక్, చాట్లపల్లి బాలగౌడ్, యాదవరెడ్డి, కమటం మల్లేశం, చందు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తహసీల్ సిబ్బంది

### ఓటు వజ్రాయుధం బహిష్కరంచడం సబబు కాదు

**అక్కన్నపేట, అక్టోబరు 6, ప్రభాతవార్త :** మండలంలోని కపూర్‌నాయక్ తండాలోని ప్రజల భూమలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కాలేదని నిరసిస్తూ మూడురోజుల కిందట ఓటును బహిష్కరిస్తున్నామని ప్రకటించిన మేరకు స్పందించిన అక్కన్నపేట మండల తహసీల్ సిబ్బంది సమావేశం ఏర్పాటు చేసి ఓటుహక్కు అనేది వజ్రాయుధంలాంటిదని ఓటుహక్కును వినియోగించుకోవాలని అక్కడి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కపూర్‌నాయక్‌తండా ప్రజలు ప్రజాప్రతినిధులు, సర్పంచ్ బానోతు సంతోష్‌నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు భాస్కర్‌నాయక్, కనకునాయక్ తహసీల్‌దార్ సంజీవ్‌కుమార్,,సిబ్బంది పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు

రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులు

**సిద్దిపేట అర్బన్, నవంబర్ 6, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా రూరల్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి, పోటీలలో జిల్లా విద్యార్థులు కబడ్డీలో అండర్-14లో బాలికలు మొదటి బహుమతి, ఖో-ఖో విభాగంలో బాలురు తృతీయ బహుమతి,అండర్-19 బాలుర విభాగంలో మొదటి బహుమతి సాధించినట్లు జిల్లా అధ్యక్షులు ఇప్ప నర్సింహా నాయుడు, ఉప అధ్యక్షులు పన్యాల వెంకటరెడ్డి, కోశాధికారి సద్దుల, ప్రధాన కార్యదర్శి పడిగే రామస్వామి, ఉపకార్యదర్శి రాజు, జిల్లా ఇంచార్జి బుస్స మహేష్ విద్యార్థులను అభినందించారు.

### స్వామి వారికి ప్రత్యేక పూజలు

స్వామి వారిని దర్శించుకుంటున్న ప్రతాప్‌రె

## కష్టం ఉన్నచోట...కాంగ్రెస్ ఉంటుంది

-ఎంపిపి ప్రియాంక-శివశంకర్ గౌడ్ దంపతులు పిలుపు

చేగూరులో కాంగ్రెస్ ప్రచారంలో శివశంకర్ గౌడ్ సైనం

**నందిగామ నవంబరు6,ప్రభాతవార్త :**
ప్రజలు కష్టాల్లో ఉన్నరంటే కాంగ్రెస్ పార్టీ అక్కడే ఉండి ఆదుకుంటుందని ,కాంగ్రెస్ గెలుపు కోసం తెలంగాణ మార్పుకోసం అడుగులు వేద్దామని నందిగామ ఎంపిపి ఎం.ప్రియాంక ,మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్ దంపతులు పిలుపునిచ్చారు.ప్రజల మనస్సులను గెలిచిన ఈ ఇరువురు సారథ్యంలో చెగూరులో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఝలక్ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికి రూ.500లకే గ్యాస్ సిలిండర్,ఫించన్‌దారులకు రూ.4వేలు,ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ 5 లక్షలకు ఇందిరమ్మ ఇల్లు,కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తున్నట్లు చెప్పారు.బీఆర్ఎస్ పార్టీ గృహ లక్ష్మి పేరుతో మోసం చేసిందే తప్పా ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు.సిఎం కెసిఆర్ అవినీతి పాలనతో తెలంగాణ ప్రజలు విసిగి పోయారని మార్పుదిశగా అడుగులు వేస్తున్నారన్నారు.వచ్చేది గెలిచేది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకరేనన్నారు.ప్రచారంలో ఊరు వాడ కదిలి ఉప్పెనలా కొనసాగుతూ ప్రచారాన్ని ఉధృతం చేశారు.

## బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బురదల్లో వేసినట్లే

-మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదయ్య యాదవ్

చెగూరులో మాట్లాడుతున్న ఎఎంసి మాజీ చైర్మన్ ఎల్గనమోని యాదయ్య యాదవ్

**నందిగామ నవంబరు6,ప్రభాతవార్త :**
ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే బురదలో వేసినట్లేనని షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎల్గనమోని యాదయ్య యాదవ్ అన్నారు.నందిగామ మండలం చెగూరు గ్రామంలో ఆయన రైతులతో కలిసి మాట్లాడారు.... ఎప్పుడు ఒకే వ్యక్తిని ఎన్నుకొవడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు.కొత్త తరం నాయకులను ఎన్నుకోవాలని సూచించారు.దేశ భవిష్యత్ యువతరం చేతుల్లోనే ఉందని అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉండే యువకుడు వీర్లపల్లి శంకర్‌ను గెలిపించుకోవాలన్నారు.కెసిఆర్ కుటుంబ తెలంగాణ సంపదను దోచుకుందని ,రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టుడని విమర్శించారు.సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలతో అందరి జీవితాలు వెలుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ,ఎం.శ్రీనివాస్ గౌడ్,రైతులు తదితరులున్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ చేరిన నాయకులు

**యాచారం నవంబరు6,ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామం నుండి వివిధ పార్టీల నాయకులు టిడిపి సీనియర్ నాయకులు పంబాల అంజయ్య,బిజెపి సీనియర్ నాయకులు కుమార్, సిపిఎం నాయకులు జంగయ్య,యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సమగ్ర అభివృద్ధి జరగాలంటే అది బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు.గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు.

## యాచారంలో బిజెపి విస్తృత స్థాయి సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నేతలు

**యాచారం నవంబరు6,ప్రభాతవార్త :**
యాచారం మండల కేంద్రంలో బిజెపి అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్,ఎన్నికల ఇంచార్జీ డాక్టర్ సందీప్ సాహెబ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల భాష, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రి అంజయ్య యాదవ్ లు హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....బిజెపి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే బిజెపి అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.ఇబ్రహీంపట్నం గడ్డ మీద ఎగిరేది కాషాయం జెండానేనని నేను గెలవగానే ఫార్మసీటి రద్దు గురించి ఎంతవరకైనా పోరాటం చేస్తానని అదేవిధంగా మైనింగ్ జోన్ రద్దు చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్,ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి,మేకల యాదగిరి రెడ్డి,నాగిన యాదయ్య,గోగికర్ రమేష్,రాయకంటీ విజయ్ కుమార్,ముంత జంగయ్య,గోలపల్లి జంగయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన తలకొండపల్లి యువత

**తలకొండపల్లి నవంబరు6,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రంలోని సెకండ్ వార్డు నుంచి పెద్ద ఎత్తున యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఎంపిపి రఘురాములు,రేణురెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ...మాయమాటల బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దే దించడమే లక్ష్యంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిపి రాఘురాములు, రేణు రెడ్డి,పోతుగంటి గణేష్,పోతుగంటి మహేష్,పోతుగంటి మల్లేష్, పొతుగంటి సురేష్,సుదర్శన్,శ్రీరాములు,మల్లేష్, బాలకృష్ణయ్య, ఉపేందర్,మహేష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే... కటిక చీకట్లే : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**కొందుర్గు, నవంబర్ 6, (ప్రభాతవార్త) :**
60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ తెలంగాణ ప్రాంతాన్ని అంధకారంలోకి నెట్టిందని, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్‌కు ఓటు వేసే కటిక చీకట్లే మిగులుతాయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొందుర్గు మండలంలోని రేగడిచిల్కమర్రి, ముట్పూరు, టెకులపల్లి, ఉత్తరాసిపల్లి, బైరంపల్లి తదితర గ్రామాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ గ్రామాల్లో ప్రజలు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో మరిన్నిన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తారని ఆయన తెలిపారు. ప్రతి పక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ మాయమాటలను నమ్మి మోసపోవద్దని ఆయన ప్రజలకు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పథకాలను నమ్మి ఓటేస్తే మళ్లీ అంధకారమే గతి అవుతుందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిత్యవసర ధరలు పెంచి పేద ప్రజల కడుపు కొడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీని నమ్మి ఓటేస్తే మరింత అభివృద్ధి చేససి చూపిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భీష్వకిష్టయ్య, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, మండల టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాసిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

# కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం : ఎమ్మెల్యే కాలె యాదయ్య

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య

**షాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త :**
సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు.సోమవారం మండలంలోని సోలిపేట్, మద్దూర్, హైతాబాద్, పెదవేడు, దామర్లపల్లి, లింగారెడ్డిగూడ గ్రామాల్లో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. తెలంగాణలో ప్రతి కుటుంబంలో సంక్షేమ పథకాలు ఏదో ఒక రూపంలో అందుతున్నాయన్నారు. షాబాద్ మండలంలో చందన్‌వెల్లి, సీతారాంపూర్‌లో అనేక పరిశ్రమలు వచ్చాయని వాటితో యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. పరిశ్రమల హబ్‌గా షాబాద్ రూపాంతరం చెందుతుందన్నారు. చేవెళ్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు పీసరి సతీష్‌రెడ్డి, సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి, రమ్యకృష్ణరాంచంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సులోచన ఎంపీటీసీ లతమ హిపాల్‌రెడ్డి, నాయకులు దేశమల్ల ఆంజనేయులు, నర్సింహ్మారెడ్డి, మద్దూర్ మల్లేష్, గోపాల్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-పెదవేడులో ఎమ్మెల్యే కాలె యాదయ్యకు నిరసన సెగ**
పెదవేడు గ్రామంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రచారం నిర్వహిస్తుండగా కాంగ్రెస్ పార్టీ, బీఎస్పీ నాయకులు దళితులకు మూడెకరాలు ఎవరికి పంచారు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎంతమందికి ఇచ్చారని నిలదీశారు. దీంతో ఎమ్మెల్యే అక్కడ ప్రచారం చేయకుండానే వెనుతిరిగాడు.

# గెలిచే వారికే టికెట్లు ఇచ్చాము

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, నవంబర్ 6, (ప్రభాతవార్త) :**
బీజేపీ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థులను వడబొసి గెలిచే వారికే టికెట్లు కేటాయించిందని, దానికి పార్టీ నాయకులందరు కట్టుబడి ఉండి పార్టీ కోసం పనిచేయాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి అన్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని మినీ ఏబీ కన్వెన్షన్ హాల్‌లో అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు దేవల్లి ఆశోక్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ... పార్టీలో ఎమ్మెల్యే టికెట్లు ఆశించే వారు చాలా మంది ఉంటారని, కానీ గెలిచే అభ్యర్థులకే టికెట్లు కేటాయిస్తారని ఇలాంటి సమయంలో నాయకులు సంయమనం పాటించి పార్టీ ఉన్నతికై కృషి చేయాలని ఆయన అన్నారు. బీజేపీ సిద్దాంతాల పార్టీ అని, కష్టం వచ్చిన నష్టం వచ్చిన అందరు కలిసి మెలిసి పనిచేయాలన్నారు. గత 25 సంవత్సరాల నుంచి తాను కూడా ఎమ్మెల్యే టికెట్ ఆశీస్తుంచి భంగపడ్డానని, అయిన ఏనాడు పార్టీని వీడి పోలేదని పార్టీ వెన్నంటే ఉన్నానని ఆయన తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై సస్పెన్షన్ విధిస్తున్నట్లు ఆయన మీడియాకు వివరించారు. అందులో భాగంగానే కేశంపేట, నందిగామ, కొత్తూరు మండలాల పార్టీ అధ్యక్షులైన సుధాకర్ అప్ప, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహ్మాయాదవ్‌లపై వేటు వేస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా మరో సీనయిర్ నాయకులు ఇస్నాతీ శ్రీనివాస్, ఆకుల ప్రదీప్‌లను సహితం సస్పెండ్ చేస్తున్నామని ఆయన వివరించారు. బీజేపీ పార్టీ టికెట్ ఆశించిన పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఇంకా పార్టీకి రాజీనామా చేయలేదని, మనస్సు మార్చుకొని మళ్లీ పార్టీలోకి వస్తే అతనికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. టికెట్ కేటాయింపు సమయంలో పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డిని సంప్రదించకుండా పార్టీ కూడ కొంత తప్పిదం చేసిందని ఆయన ఈ సందర్భంగా ఒప్పుకున్నారు. ఎదీఏమైనా విష్ణువర్ధన్‌రెడ్డి మళ్లీ పార్టీలో చేరి బాబయ్య గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు. అయిన కూడా పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి విషయంలో అధిష్టానంతో చర్చలు జరుగుతున్నాయని మనస్సు మార్చుకోకపోతే వేటు తప్పదని, బీజేపీ పార్టీ అభ్యర్థి ప్రచార రథం విషయంలో కొందరు దాడికి పాల్పడ్డారని ఇది సమంజసం కాదని ఇలాంటివి బీజేపీ సహించబోదని ఆయన హెచ్చరించారు. అందెబాబయ్య గెలుపుకు మద్దతుగా త్వరలోనే షాద్‌నగర్‌లో జాతీయ స్థాయి నాయకులతో ఎన్నికల ప్రచారం నిర్వహించబోతున్నామని ఆయన మీడియాకు వివరించారు. ఈ మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ గుప్త, పట్టణ అధ్యక్షుడు ఋషికేష్ తదితరులు పాల్గొన్నారు.

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి**
**- కేశంపేట, నందిగామ, కొత్తూరు మండలాల అధ్యక్షులను సస్పెండ్ చేసిన అధిష్టానం**
**- అందె బాబయ్య ప్రచార రథంపై దాడి చేయడం సమంజసం కాదు**

# కాంగ్రెస్‌పార్టీ 6 గ్యారెంటీలను ప్రజలకు తెలియజేయాలి

**ఘట్‌కేసర్, నవంబర్ 6, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్‌కాలనీ చౌరస్తా ఎదురుగా సోమవారం కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ 9, 10 వార్డులకు సంబంధించి ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, కౌన్సిలర్ బర్ల శశికళ, మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్‌లతో కలిసి సుధీర్‌రెడ్డి రిబ్బన్‌కత్తిరించి ప్రారంభించారు. ఈసందర ్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మెనిఫెస్టోలో రూపొందించిన ఆరు గ్యారెంటీల పథకాలను ఓటర్లకు వివరించి చేతి గుర్తుకు ఓటు వేసేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, పిసిసి మాజీ కార్యదర్శి కట్టా జనార్దన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార ్యదర్శి సగ్గు అనిత, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, కొంతం రాంరెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి, రాంమోహన్, మీసాల సుధాకర్‌రావు, జిల్లా మైనారిటీసెల్ కార్యదర్శి ఎంఎ.రహమాన్, నియోజకవర్గ యూత్ ప్రధానకార్యదర్శి శివప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు బర్ల రాధాకృష్ణ, పి.శశిధర్, అబ్దుల్‌ఖయ్యూమ్, రాజారత్నం, జె.నాగభూషణ ం, మన్నె సత్తిరెడ్డి, పొన్నయ్యయాదవ్, సత్యనారాయణ, గోపాల్‌గౌడ్, వెంకటేశ్, అశోక్, రామకృష్ణ, సారశ్రీనివాస్‌గౌడ్, బర్ల సహదేవ్, శివరాత్రి సురేశ్, రమేశ్, సుధాకర్, భానుయాదవ్, హనుమంతు, సత్తిరెడ్డి, పద్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ప్రశాంత్, సాయికుమార్, శంకర్, మల్లేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్‌కాలనీచౌరస్తాలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

# నామినేషన్ వేసిన దండెం రాంరెడ్డి

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి సోమవారం తన నామినేషన్‌ను ఇబ్రహీంపట్నం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ కోసం 20 ఏండ్లుగా కష్టపడి పనిచేసాను. పార్టీ అదిష్టానం ఆదేశాల మేరకు ఉప ఎన్నికల్లో,పార్టీ కార్యక్రమాల్లో ప్రజల్లోకి తీసుకపోయి నియోజకవర్గంలో పార్టీని నిలబేట్టానని అన్నారు. అన్ని సర్వేల ప్రకరం తనకే టికేట్ రావల్సి ఉన్నా కొంత మంది నాయకులు ఎంఫార్ములా ఉపయోగించి టిక్కెట్ తెచ్చుకున్నారని ఆరోపించారు.ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం యువతకు టిక్కెట్ రావాలి కాని 73 ఎండ్ల వ్యక్తికి టిక్కెట్ కేటాయించడం ఎంటని ప్రశ్నించారు.తన కార్యడర్‌తో చర్చించిన తరువాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అధిక మేజార్టితో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

నామినేషన్ వేస్తున్న దండెం రాంరెడ్డి

## స్నేహితుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

స్నేహితుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అంజేస్తున్న మిత్రబృందం

**కడ్తాల్,నవంబరు 06 ప్రభాతవార్త :**
ఆపద వస్తే దేవుడే దిక్కు అంటారు పెద్దలు. కానీ ఎప్పుడో చిన్నప్పుడు పాఠశాలలో చదువుకొని తదనంతరం కూడా తోటి స్నేహితులకు చేయూత అందిస్తున్నారు ఈ పూర్వ విద్యార్థులు. వివరాల్లోకి వెళితే 1991,92 సంవత్సరంలో కడ్తాల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో చదువుకున్న తోటి స్నేహితుడు అక్టోబర్ నెల 25న రేడియోల శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందాడు. అప్పటి పూర్వపు విద్యార్థులు తమ స్నేహితుని ఆకస్మిక మరణానికి చింతిస్తూ సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో మరణించిన శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్నేహితులందరు కలిసి తమ చేతనైన సహాయం చేశారు. సుమారు 1లక్ష రెండు వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులు శ్రీను భార్య ప్రభావతి, కొడుకు ప్రశాంత్, కూతుళ్లు సిరి, లక్ష్మి ప్రసన్నకు తోటి స్నేహితులు అందజేశారు. కుటుంబానికి ఎప్పుడు చేదోడు వాదోడుగా ఉంటామని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. కార్యక్రమం తోటి స్నేహితులు టిపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, చాట్ల వెంకటేష్, ఎండి జహంగీర్ అలీ, గంప శ్రీనివాస్, మానిటర్ చంద్రశేఖర్, రమేష్ గౌడ్, రాఘవేందర్, తమ్ముడు శేఖర్, అశోక్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మాటలు నమ్మి మోసపోవద్దు

-కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో నవీన్ గౌడ్

మామిడిపల్లిలో కాంగ్రెస్ ప్రచారంలో నాయకులు

**నందిగామ నవంబరు6,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన దోపిడిలను ప్రజలు గమనించారని మార్పు కోసం అందరి చూపంతా కాంగ్రెస్ పార్టీవైపు ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత మామిడిపల్లి నవీన్ గౌడ్ అన్నారు. సోమవారం నందిగామ మండలం మజీద్ మామిడిపల్లి,గ్రామాల్లో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకు తిరిగి ప్రజలకు వివరించారు. ఊరూర కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.ఈ ప్రచారంలో సతీష్, అనిల్ రెడ్డి,ముత్యం రెడ్డి,చిట్టి యాదవ్,ఎం.ప్రవీణ్,చిర్ర నర్సింహ్మ,శేఖర్,కావలి వెంకటయ్య,బి.వెంకట్ రెడ్డి,ఎర్రగుంట లక్ష్మ రెడ్డి,అంగరెల్లి నర్సింలు, రమేష్,మంగళి శ్రీను,తదితరులు ఉన్నారు.

## పాఠశాల అభివృద్ధి కోసం చేయూత

**యాచారం నవంబరు6,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని చింతపట్లలో చదుకున్న నల్లవెల్లి గ్రామానికి చెందిన వ్యాపార వేత్త మహ్మద్ సమద్ సోమవారం చింతపట్ల పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆనాటి మధుర క్షణాలను ఇప్పుడు ఉన్న విద్యార్థులు,ఉపాధ్యాయులతో పంచుకున్నారు.అనంతరం మహ్మద్ సమద్ మాట్లాడుతూ...విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలమర్చుకోవాలని ఇప్పుడు కష్టపడితే మంచి భవిష్యత్ ఉంటుందని ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు.ఇక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రతి ఒక్కరూ కూడా పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని కోరారు.భవిష్యత్‌లో పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా 10వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.పాఠశాల అభివృద్ధి ఆర్థిక సహకారం అందించిన మహ్మద్ సమద్‌ను ప్రధానోపాధ్యాయురాలు శోభదేవి,కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమద్ సతీమణి హుమేరా బేగం,చైర్మన్ భిక్షపతి,ఉపాధ్యాయులు చంద్రశేఖర్,సురేష్,భాగ్య జ్యోతి,సుజాత,అరుణ జ్యోతి,మహమ్మద్ సాబేర్,పాల్గొన్నారు.

## పేదోడి నేస్తం కాంగ్రెస్

-మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు

ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**యాచారం నవంబరు6,ప్రభాతవార్త :** పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం యాచారం మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు

మొయినాబాద్ మండలంలోని అన్నోజిగూడలో బిఆర్ఎస్ తరపున ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటిసి కాలె శ్రీకాంత్

**మొయినాబాద్, నవంబర్ 6 ప్రభాతవార్త:**
టిఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతాయని జడ్పీటిసి కాలె శ్రీకాంత్ అన్నారు. మొయినాబాద్ మండలంలోని అన్నోజిగూడ గ్రామంలో ప్రచార కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి కాలె శ్రీకాంత్ మాట్లాడుతూ... టిఆర్ఎస్ ప్రభుత్వతోనే సంక్షేమ పథకాలు అద్భుతంగా నడుస్తున్నాయని అన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వాలు తీసుకురాని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. చేవెళ్ల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన కాలె యాదయ్యకు వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి కారు గుర్తును గెలిపించాలని కోరారు. రైతులకు రుణ మాఫీ, ఉచిత కరెంటు, రైతు బందు తదితర పథకాలను అమలు చేస్తున్నందున రైతులు బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్షత్రం రేవంత్, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గునుగుర్తి జేవంత్, చిలుకూరు వార్డు సభ్యుడు వెంకట్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అల్పాహారానికి సరైన బడ్జెట్ కేటాయించండి

**- సిఐటియు మంచాల మండల కన్వీనర్ పోచమోని కృష్ణ**

ఎంఈఒకు వినతీ పత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన ప

## కల్వకుర్తి నియోజకవర్గంలో మూడు కొత్త మండలాల ఏర్పాటుకు కృషి : మంత్రి కెటిఆర్

**తలకొండపల్లి నవంబరు6,ప్రభాతవార్త :** కల్వకుర్తి నియోజకవర్గంలో నూతనంగా మూడు మండలాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు.ఆదివారం ఆమనగల్ పట్టణంలో కల్వకుర్తిలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల సభకు ఆయన ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ...కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్జాల్,గట్టుఇప్పలపల్లి,రఘుపతిపేట, గ్రామాలను మండలాలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఎన్నికల్లో ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే సిఎం కేసిఆర్ సర్కార్ లక్ష్యం

### -జడ్పిటిసి ప్రమోదిని దేవి

మాట్లాడుతున్న జడ్పిటిసి ప్రమోదినిదేవి

**పెద్దేముల్, నవంబరు 6,ప్రభాతవార్త:** సబ్బండ వర్గాల సంక్షేమమే సిఎం కేసిఆర్ సర్కార్ లక్ష్యమని వికారాబాద్ జడ్పిటిసి ప్రమోదిని దేవి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలంలోని మంబాపూర్, హన్మాపూర్ తదితర గ్రామాలలో ఆమే పర్యటించారు. ఈ సందర్భంగా ప్రమోదిని దేవి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబరవన్ స్థానంలో ఉందని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను మళ్ళి గెలిపిస్తాయని, కేసిఆర్ హ్యాట్రిక్ సిఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం దూసుకుపోతోందని, పైలెట్ రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మహిళా సాధికారత బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనర్ శకుంతల, సర్పంచ్ ఆర్.శ్రావన్, యంపిటిసి వై.శ్రీనివాస్, మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి ఇబ్రాహీం, మాజీ సర్పంచ్‌లు పి.ప్రకాశం, బోయిని నారాయణ, కుర్వ వెంకటయ్య,సంగెం వెంకటయ్య,హన్మాపూర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పని చేసే మెతుకు ఆనంద్‌ను మరోసారి ఆశీర్వదించండి

### -ఎమ్మెల్యే సతీమణి సబితా ఆనంద్

ప్రజలతో మాట్లాడుతున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ సబితా ఆనంద్,

**కోట్‌పల్లి,నవంబరు 06, ప్రభాతవార్త:** వికారాబాద్ నియోజకవర్గంలో ఉండి ప్రజల కోసమే ఆహర్నిశలు పనిచేసే బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్‌ను మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సబితా అనంద్ అన్నారు.సోమవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్, వైస్ ఎంపీపీ ఉమాదేవి, సర్పంచు పి, పాండురంగారెడ్డి, బీరోల్ సర్పంచు సూర్యకళ, మాజీ ఎంపీటీసీ మల్లేశం, గ్రామ కమిటీ అధ్యక్షులు అశోక్, నాయకులు నర్సిములు, ముస్తాక్, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

### - ఎమ్మెల్యే సతీమణి ఆర్తీరెడ్డి

బీఆర్ఎస్ పథకాలను వివరిస్తున్న ఆర్తీరెడ్డి

**తాండూరు, నవంబరు 6, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందని, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని ఆయన సతీమణి ఆర్తీరెడ్డి కోరారు. సోమవారం ఎమ్మెల్యే సతీమణి ఆర్తీరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా, ఫ్లోర్‌లీడర్ శోభారాణి మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి పట్టణంలోని 1వ వార్డులలో పర్యటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయనున్న మ్యానిఫెస్టోతో పాటు పార్టీ చేసిన అబివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రోహిత్‌రెడ్డి మీరందరు సహకరించి మరోసారి పట్టం కట్టాలని కోరారు. తాండూరులో అన్ని వర్గాలు రోహిత్‌రెడ్డికే మద్దతు ఇస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలంతా సానుకూలంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాడుతుందని, తాండూరులో కూడ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సంగీతా ఠాకూర్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పరిమళ, అనిత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి దాద్‌పల్లి,పిసి తండా, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ,నాగన్‌పల్లి,దండుమైలారం,పెద్దంబర్‌పేట్ నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం బిఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో భారీగా బిఆర్ఎస్‌లో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు

# రాకంచెర్ల దేవస్థానం అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రద్ధ చూపలేదు

### - పరిగి బిజెపి అభ్యర్థి మారుతీకిరణ్ బూనేటి

**పూడూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** రాకంచెర్ల శ్రీయోగానందలక్ష్మీ నర్సింహ్మస్వామి దేవస్థానం అభివృద్ధికోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషిచేయకపోవడం ఎంతవరకు సమంజసమని పరిగి అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి మారుతీకిరణ్ బూనేటి ప్రశ్నించారు.సోమవారం పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల తిరుమలనాథస్వామి దేవాలయంలో పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విజయ సంకల్పయాత్రని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిచెందిన పుణ్యక్షేత్రం రాకంచెర్ల శ్రీయోగానందలక్ష్మీ నర్సింహ్మ స్వామి దేవస్థానం.ఇక్కడ రాకంచెర్ల కీర్తనలను రచించిన వెంకటదాసులవారు అన్నమాచార్యులతో సమానమని వివరించారు.మందిరం పునర్నిర్మాణంకోసం గుడిని కూల్చివేసి నెలలుగడుస్తున్నా నేటికి నిర్మాణపు పనులను ప్రారంభించకపోవడం విడ్డూరమని అన్నారు.ఎండోమెంట్ అధికారులు నిర్లక్షం వహించడం తగదన్నారు.స్థానిక ఎమ్మెల్యే మహేష్‌రెడ్డికి ఆలయాల భూముల ఆక్రమణలోఉన్నశ్రద్ద మందిరం నిర్మాణంలో లేదని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో మజీద్‌లకోన్యాయం మందిరాలకోన్యాయం అన్నభావనతో రాష్ట్రప్రభుత్వం వ్యవహరిస్తోందని,తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాకంచెర్ల శ్రీ తిరుమలనాథస్వామి దేవస్థానం అభివృద్ధితోపాటు రాకంచెర్ల కీర్తనల రచయిత వెంకటదాసులవారి ఖ్యాతిని

పూడూరు మండలం రాకచెర్ల శ్రీయోగానందలక్ష్మీ నర్సింహ్మస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహిస్తున్న పరిగి బిజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారుతీకిరణ్ బూనేటి తదితరులు

పెంచేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం నిర్వహించిన భారీ బైక్‌ర్యాలీ మండలంలోని సోమన్‌గుర్తి, పూడూరు, రాకంచెర్ల, మన్నెగూడ, కొత్తపల్లి,చీలాపూర్,గొంగుపల్లి,చెన్‌గోముల్,అంగడిచిట్టంపల్లి తదితర గ్రామాల మీదుగా వెళ్లిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాజుల అనీల్,జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మల్లేశం,నాయకులు వెంకటయ్య, రాఘవేందర్, నర్సింలు, రవీందర్,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే కెటిఆర్ షాద్‌నగర్ రెండు సార్లు రాక

### - రోడ్‌షోలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చిన కాంగ్రెస్

**షాద్‌నగర్, నవంబర్ 6, (ప్రభాతవార్త) :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ చదువుకున్న మూర్ఖుడు అని, కనీస ఇంకిత జ్ఞానం లేకుండా ప్రతిపక్ష పార్టీలపై అడ్డగోలుగా నోరు పారేసుకున్నారని షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రోడ్ షో కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ ముఖ్యఅథిగా హాజరై కాంగ్రెస్, ఇతర పార్టీలపై చేసిన విమర్శలకు కాంగ్రెస్ పార్టీ సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి గట్టిగా కౌంటర్ ఇచ్చింది. విలేకరుల సమావేశంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు, పురుషోత్తంరెడ్డి తదితరులు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారాలకు తెలంగాణ రాష్ట్రానికి ఇతర రాష్ట్రాల ముఖ్యనాయకులు వస్తుంటే వారిపై మంత్రి కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడి చదువుకున్న మూర్కుడిలా వ్యవహరించారని వారు ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మీరు ఇచ్చిన హామీలను నేరవేర్చి అప్పుడు మీ అయ్య, మీరు మగాళ్లు అని నిరుపించుకోవాలని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో మగాళ్లు లేరా అన్న ప్రశ్నకు తాము సమాధానం ఇస్తామని వారు తెలిపారు. రోడ్ షో సందర్భంగా మంత్రి ప్రసంగిస్తున్న సమయంలో పక్కనేఉన్న మసీదు నుంచి అజా ప్రార్థన వస్తే ఇంకిత జ్ఞానం లేకుండా అలాగే ప్రసంగించడం సిగ్గుచేటని, అదే రాహుల్ గాంధీ రోడ్ షోలో ప్రసంగిస్తున్న సమయంలో అజా ప్రార్థన వస్తే ఆయన ప్రసంగం ఆపి మగాడని నిరుపించుకున్నారని వారు అన్నారు. షాద్‌నగర్‌లో ఓడిపోతామనే భయంతోనే కేటీఆర్ నెలలో రెండు సార్లు షాద్‌నగర్‌కు వచ్చారని వారు ఎద్దేవా చేశారు. ఇక్కడ వీర్లపల్లి శంకర్ గెలుపు ఖాయమని సర్వే రిపోర్టుల ద్వారా గమనించిన కేటీఆర్ ఓటమీ భయంతో మాట్లాడే మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీలో చేరిన నవీన్‌రెడ్డి ఓ క్రిమినల్ అని అతనిపై ఇప్పటికే 28 కేసులు ఉన్నాయని, అలాంటి బీఆర్ఎస్ పార్టీలో చేరినప్పుడే ఆ పార్టీ ఎంత దిగజారిపోయిందో అర్థమవుతుందని వారు తమదైన శైలిలో విమర్శించారు. మరో నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గతంలోనే బీఆర్ఎస్ కోవర్టుగా పనిచేశారని ఇప్పుడు ఆయన ఏ పార్టీలో చేరితే ఎంటీ అని వారు ఎద్దేవా చేశారు. ఆయన ఎప్పుడు కూడ కాంగ్రెస్ పార్టీకి పనిచేయలేదని వారు విమర్శించారు. ఎవరెన్ని చెప్పిన వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని, వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే అవుతారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, మధురాపురం ఎంపీటీసీ భార్గవ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ బాదేపల్లి సిద్దార్థ, జితేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అందె మోహన్, అందె శ్రీకాంత్, సయ్యద్ ఖదీర్ తదితరులు ఉన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

# అధికారంలోకి రాగానే ఇండ్లు కట్టిస్తాం : డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి

అంతారంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కుల్కచర్ల నవంబర్ 6,ప్రభాతవార్త :** అదికారంలోకి రాగానే పేదలందరికి ఇళ్లు కట్టిస్తామని డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి,యువ నాయకుడు కుమ్మరి స్వామి అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని అంతారం గ్రామంలో మండల పార్టి అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టి అబ్యర్థి టి.రాంమోహన్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రబుత్వంలో ఒక్కరికి కూడా ఇళ్లు రాలేదని ఈ పదేళ్ల కాలంలో సబ్బండ వర్గాలకు అన్యాయం జరిగిందని ఇంటికో ఉద్యోగం ఇస్తానని యువతను మోసం చేశారని ఉన్నత యదువులు చదువుకుని తమ పేద కుటుంబాలకు ఆసరాదా నిలవాలనుకున్న యువతఆశలపై నీళ్లు చల్లాడని వారు ఆరోపించారు.కొత్త రేసన్ కార్డులు,రైతులకు రుణమాఫి ఇవ్వని ప్రబుత్వాలు ప్రజలకు అవసరం లేదని అందరికి సమానంగా ఉండేలా ఆరు గ్యారంటి పథకాలతో తెలంగాణను అభివృద్ధి పరిచేందుకు కాంగ్రెస్ పార్టి కంకణం కట్టుకుందని వారు తెలిపారు.ఈ శాసనసభ ఎన్నికల్లో టి.రాంమోహన్‌రెడ్డిని గెలిపించి ఇన్నేళ్ల భానిసత్వం నుండి విముక్తి పొందాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆనందం,బ్లాక్2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్,ప్రదాన కార్యదర్శి గోపాల్‌నాయక్,మాజి ఎంపిపి ఆంజనేయులుగౌడ్,మైనారిటి సెల్ జలీల్,సీనియర్ నాయకులు కనకం మొగులయ్య,అంతారం శివరాములు,విజయ్(ప్లంబర్),కార్మిక సంఘం అధ్యక్షుడు ఐలగారి కృష్ణయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

### -బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**కుల్కచర్ల నవంబర్ 6,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తాయని కుల్కచర్ల మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పార్టి కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...కుల్కచర్ల మండలం మరింత అభివృద్ధి సాదించాలంటే మరోసారి ఎమ్మెల్యేగా కొప్పుల మహేష్‌రెడ్డి కారు గుర్తుపై ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు సూచించారు.కుసుమ సముద్రం గ్రామంలో బిఆర్ఎస్ ప్రచార రథం ద్వార ప్రచారం నిర్వహించారు.రథంలో మహిళలు, కళాకారుల ఆటపాటలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఇప్పపల్లి గ్రామంతో పాటు రాంపూర్ గ్రామాలలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అద్యక్షుడు ఏదుల సత్యయ్య,మార్కెట్ కమిటి శ్రీనివాస్, బృంగి శ్రీశైలం,మహమ్మద్ అబీబ్,కాంగారి బాలకృష్ణ,మోత్కూరి భీమయ్య,పర్స పురం నారాయణ,నాగని బిచ్చన్న,లొడ్డ నర్సిములు,రాములు,శ్రీనివాస్,రమేష్ తదితర కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టీపిసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నామినేషన్‌కు తరలిన నాయకులు,కార్యకర్తలు

రేవంత్‌రెడ్డి నామినేషన్‌కు తరలివెళ్ళుతున్న కాంగ్రేస్‌పార్టీ నాయకులు.

**బొంరాస్‌పేట్,నవంబర్6,ప్రభాతవార్త ఃఃః